# ★ విధి ★

రచన : శ్రీమతి ఆర్. వసంత



మానవ జీవితం చాలా విచిత్రమైనది. వాని జీవితంలో సుఖము, దుఃఖము, ఆశ, ఆప్యాయత, అనురాగం, ప్రేమ, కరుణ అన్నీ మూర్తీభవించిన, బొమ్మలాగ వుంటుంది. అందులో ఆశ అనేది లేకపోతే అతను పైకిరాలేదు. ముఖ్యంగా అతను ఆశవలననే జీవనం నడుపుకొని, జీవిస్తూ వుంటాడు.

ఆశ, విధీ ఇవి రెండు మానవ జీవితానికి కవల పిల్లలు వంటివి. వాని జీవితలో మంచివి జరిగితే వానికి సంతోషంగా వుంటుంది: చెడు జరిగితే అంతా విధి వ్రాత అనియు యికమీదట మంచికోసం ఆశతో ఎదురు చూస్తూ తన జీవితాన్ని సాగించుకుంటూపోతాడు.

విధి అనేది వారివారి పూర్వ జన్మ ఫలితం అని, విధిని తప్పింప ఎవరి తరం కాదని కొందరు అనుకుంటారు. మనము పూర్వ జన్మలో ఎంత పుణ్యం చేసుకుంటామో, దాని ప్రకారం మంచివి జరుగుతుంది.

పుణ్య పురుషులు అంతటివార్లే విధికి తలవంచారు. మానవులమైన మనం ఎంతటివార్లము. భగవత్ స్వరూపుడైన శ్రీరామచంద్రు డంతటివాడే విధి ప్రేరేపణవలన అరణ్యానికి వెళ్ళి 14 ఏండ్లు వనవాసం చేశాడు.

హరిశ్చంద్రుడు విధిచేతిలో కీలుబొమ్మగా మారి, రాజ్య సర్వస్వాన్ని పోగొట్టుకొని భార్యా బిడ్డలను అమ్ముకొన్నాడు. అటువంటి మహాత్ములకే విధి బారి నుండి తప్పించుకొన వీలు లేకుండా పోయింది. మనుష్యులమైన మనము ఎంత ?

మనకు ఏదైన జరిగితే అది అంతా విధి వ్రాత అని మంచికోసం ఆశతో ఎదురుచూస్తూ జీవిస్తూ వుంటాము.

ముఖ్యంగా మానవ జీవితాన్ని విధి ప్రేరణవలన నడుస్తుంది. తర్వాత ఆశ మనకు జీవంపోస్తుంది. కాని నా జీవితంలో విధి ఎదురు దెబ్బతీసింది. ఆశకు స్థానాన్ని యివ్వకుండా నిరాశ నిస్పృహతో జీవితాంతము బ్రతకమని భగవంతుడు నానొసట వ్రాశాడు.

ఒక నాడు నేను బస్ కోసం స్టాండు దగ్గర నిలబడి వున్నాను. ఎంత సేపు వున్నానో నాకే తెలియదు, ఇలాగ చాలా సేపు నిలబడి వున్నప్పటికి, నేను వెళ్ళే బస్సు వచ్చే జాడ అయిన కనుపించడం లేదు.

నా పేరు వేణు. పల్లెటూరు అయిన కృష్ణాపురంలో కాపురం పెట్టి, ప్రతి రోజు ఆఫీసు పనికి బస్సులో పట్నం వెళ్ళేవాణ్ణి. మరల సాయంకాలానికి ఆఫీసు వదలిన వెంటనే తిరిగి బస్సులో కృష్ణాపురం వస్తూ వుంటాను.

పట్నంలో గుమాస్తా పని చేస్తున్నాను. నెలకు మూడు వందలు జీతం. నాకు పెండ్లయ్యి 10 సంవత్సరములు అయితేను, భగవంతుడు మాకు సంతాన భాగ్యాన్ని అనుగ్రహించలేదు. నాకు పిల్లలు లేరనే సమస్యే పట్టి పీడించ సాగింది.

నేను ఎంతటి సంతోషాణ్ణి అయిన భరించగలను కాని, మనసునకు బాధ కలిగించే ఏ చిన్న కష్టాన్ని కూడ భరించగల శక్తి నాకు లేదు.

ఇంతలో బస్ రావడంతో గబగబ బస్సులో ఎక్కి కూర్చొన్నాను. 45 సం॥లు కలిగిన బిచ్చగాడు. వానితోకూడ 4 సం॥లు కలిగిన పిల్లవాడు బస్ ఎక్కి చెయ్యి చూపి "బాబు! ధర్మం చెయ్యండి అయ్యా! ధర్మం చెయ్యండి!!" అని అందరికి అడుక్కుంటూ వచ్చారు.

వారిద్దరు తండ్రి కొడుకుల్లాగ వున్నారు. అతను చాలా బలహీనంగా, ఎముకలు కనబడుతూ వుంది. వంటిమీద చినిగిపోయిన చొక్కా, నల్లని పంచ కట్టుకొని వున్నాడు. ఇక చిన్న పిల్లాడు చూడటానికి చాలా అందంగా వున్నాడు. చిన్న నిక్కరు వేసుకొని బనియను ఒకటి వేసుకొని వున్నాడు. బనియను వీపుమీద చాలా భాగం చినిగిపోయివున్నది.

పాలబుగ్గలాంటి వాని ముఖం, చూడ ముచ్చటగా ముద్దొస్తున్నాడు. ఆ చిన్న పిల్లవానికి తల దువ్వి అందమైన బట్టలు తొడిగితే షోకేస్ బొమ్మలాగ వుంటాడు. కాని భగవంతుడు వాని కుడి చెయ్యి మోచేయి వరకు లేకుండా చేశాడు.

ఆ అబ్బాయి అందరిని అడుక్కుంటూ నా దగ్గరకు వచ్చి "అయ్యగోరు! పైసా ధర్మం చెయ్యండి" అని చెయ్యి చూపాడు. నేను "ఏం బాబు! ఒక్క పైసాతో ఏం చేసుకుంటావు?" అని అన్నాను. అందుకు వాడు "మీరు కలిగినవాళ్ళు. మేము పేదోళ్ళం. ధర్మం అడగటంలో ఎక్కువ ఆశలకు పోతే అది నెరవేరదు అయ్యగోరు. మీలాంటి ధర్మప్రభువు లిచ్చే ఒక్కొక్క పైసాలను చేర్చి మా కడుపు నింపుకోవాలి" అన్నాడు.

వాడు మాట్లాడే మాటలు చూస్తూవుంటే యింకా వినాలనిపించేది. ఇంత చిన్న వయసులో జీవిత కష్టసుఖాలను బాగుగా తెలిసినవాడులాగ కనిపించసాగాడు. వాణ్ణి చూస్తూవుంటే "యిలాంటివాడు నాకు కొడుకై వుంటే బాగుండేది కదా!" అని ఆలోచించాను.

ఆ అబ్బాయి "ఏం అయ్యగోరు! ఆలోచిస్తున్నారు" అనడంతో నేను యీ లోకానికి వచ్చి, "హు! ఏంలేదు" అని ఫేంటు జేబులోనుండి అర్ధరూపాయ తీసి వానికిచ్చాను. దానికి వాడు సంతోషంతో మురిసిపోతూ దణ్ణంపెట్టి వెళ్ళిపోయాడు.

వాళ్ళ నాన్నతో "నాన్న! అయ్యగోరు అర్ధరూపాయిన్నిచ్చారు. అని చెప్తూవుంటే, అతను సంతోషంతో దణ్ణం పెట్టాను. ఇంతలో బస్సు, స్టాండునుండీ కదిలే టైం కావడంవలన తండ్రీ కొడుకులిద్దరు వెళ్ళిపోయారు వెంటనే బస్సు బయలుదేదింది.

బస్సులో ఎంత సేపు కూర్చొని వుంటేను ఆ అబ్బాయే నా కండ్లకు కనిపిస్తూవున్నాడు. చిన్నచిన్న కండ్లు, పాలబుగ్గలు కలిగి అందంగా చూడ ముచ్చటగా వుండడంవలన ఎటువంటివానికైన అలాంటి సంతానం కావాలని కోరుకుంటాడు.

ఇలాగ ప్రతి రోజు వుదయం రాగానే బాబు నా దగ్గర వచ్చి "దండాలు అయ్యగోరు" అనగా నేను "ఏం బాబు! బాగున్నావా" అని అడిగి, వానికి అర్ధ రూపాయి యిచ్చేవాణ్ణి. ఇలాగ మా యిద్దరి పరిచయం విడిపోని లతలాగ మారిపోయింది.

ఒక రోజు వాళ్ళ నాన్న అతనిగురించి చెప్పుకుంటూ వచ్చాడు. "తన పేరు రంగన్న. ఒకప్పుడు బాగా కలిగినవాడని, 5 సం॥ల క్రితం క్షయరోగంరాగా, బాగు చేసుకోవడంకోసం చాలా డబ్బు ఖర్చు పెట్టి యిలాగ నయ్యాడని" చెప్పుకుంటూ వచ్చాడు. బాబు పుట్టిన నాల్గవ రోజు అతని భార్య, బాబును, తన్ను వదలి యీ లోకంనుండి వెళ్ళిపోయిందని కుమిలిపోయాడు,

అతనికి క్షయరోగం నయం అయితేను, ఏ పని చేసుకోలేని అసమర్థుడు కాబట్టి, చెయ్యిలేని అవిటివానితోకూడ తాను అడుక్కుంటూ జీవితాన్ని గడుపుతున్నానని చెప్పాడు.

నా భార్య లక్ష్మితో బాబుగురించి వివరాలు, ఎలాగ పరిచయం అయ్యాడో తెలిపాను. లక్ష్మికి కూడా బాబుని చూడాలని ఆశ కలిగింది. ఇలాగ కొద్దిరోజులు జరిగింది. నేను బాబు, అతడి నాన్నను బస్టాండు దగ్గర ప్రతి రోజు కలుసుకొనేవాళ్ళము.

ఒక రోజు రాత్రి లక్ష్మి "ఏమండి! ఒక మాట చెప్తాను వింటారా? అని సందేహించింది. నేను "లక్ష్మి! నీ మనసులోని సందేహం నాకు తెలుసు. బాబును మనం పెంచుకుందాం అని అంటున్నావు అంతేనా" అన్నాను.

లక్ష్మి సంతోషంతో "అవునండి. మనకు 10 సం॥లుగా పిల్లలు లేరు. ఇక పుడతారనే ఆశకూడ నాకు లేదు. బాబుకు కుడి చెయ్యి లేకపోతేను అందమైనవాడని, బుద్ధిమంతుడని మీరే చెప్పారు. భగవంతుడు ఎక్కడ తను మరచిపోతారో అని ప్రతి మానవునికి ఏదో ఒక లోపం చేస్తూ వుంటాడు. మనకు పిల్లలు లేని లోపం ఎలా చేశాడో అలాగే బాబుకు కుడి చెయ్యి లేకుండా చేశాడు" అని అన్నది.

"లక్ష్మి! నాకు బాబును చూచేటప్పుడు మనం పెంచుకుందామా అని అనుకునేవాణ్ణి. కాని యీ మాట నీనోటినుండి వస్తే బాగుండునని యిన్నాళ్ళు ఎదురుచూశాను. వాళ్ళ నాన్న బాబుతోపాటు

ఇక్కడనే వుంటాడు. బాబును రేపే తీసుకవస్తాను" అని అన్నాను.

లక్ష్మికి తెల్లవారి ఎప్పుడు అవుతుందా? బాబును ఎప్పుడు తీసుకవస్తారా? అనే ఆశతో ఆరోజు రాత్రి కండ్లు మూసుకొని సంతోషంతో నిద్రపోయింది.

మరుసటి రోజు వుదయం బాబుకోసం బస్టాండు దగ్గర వచ్చాను. అక్కడ బాబుగాని, వాళ్ళ నాన్న గాని కనిపించలేదు. బస్టాండు దగ్గర వాళ్ళకోసం చాలా సేపు వెతికాను. నా ప్రయాస అంతా నిష్ఫలం అయింది. ఇంతలో నేను వెళ్ళే బస్సు రావడంవలన, బస్సు ఎక్కి కూర్చొన్నాను.

నా దురదృష్టం ఆరోజు అనగా బస్సులో నేను కూర్చొనిన వెంటనే బయలుదేరింది. బస్సు పోతూ వుంటేను బాబుకోసం చుట్టూ వెతికాను. కాని వాళ్ళ జాడ కనిపించలేదు. ఆరోజు బాధగా డ్యూటీకి వెళ్ళాను. నా మనసులోని వేదన యింతా, అంతా అని చెప్పలేకపోయాను.

బాబుకోసం కృష్ణాపురం అంతా వెతికాను. పిల్లలను పెంచుకుందామని అంటేను విధి నాకు ఆ అదృష్టానికి కూడ నోచుకోకుండా చేసింది. ఇలాగ నాలుగు రోజులు గడిచింది. ఐదవ రోజు నిరాశతో, బస్టాండుకు వెళ్ళుతూ వున్నాను. ఏదో ఆలోచిస్తూ నేను వెళ్ళే మామూలు దారికాక, త్రోవ తప్పి, వేరే దారిలో పోతూ వుండిపోయాను.

కృష్ణాపురంలో ఆ దారిని యింతకుముందు నేను చూచింది లేదు. అలా వెళ్ళుతూవుండగా ఒక పాడు పడ్డ సత్రం కనిపించింది. ఇంతకుముందు నేను ఆ సత్రాన్ని చూచింది లేదు. ఒక వేళ అందులో బాబు వుండవచ్చునేమో అని లోనికి వెళ్ళాను.

ఇంతలో లోపలనుండి ఎవరో ఏడుస్తున్నట్లు శబ్దంరా సాగింది. నా మనస్సెందుకో ఆరాటపడింది. గబగబ వెళ్ళి లోపల చూడగా యీ ప్రపంచమే బద్దలై నా తలమీద పడినట్లు, చూస్తూ కొయ్యబారి నిలబడి పోయాను. అలాగ ఎంత సేపు వుండిపోయానో నాకే తెలియదు.

రంగన్న నన్ను చూచి భోరుమని ఏడుస్తూ "అయ్యా

**Grams : "VIJAYAM"** **Phone : 20329—20622—21977**

# TIRUPUR TEXTILES PRIVATE LIMITED

**Post Box No. 153**

**TIRUPUR-638603**

★

**SPINNERS OF**

**40s, 45s and 58s Combed Hosiery Yarns.**

**Manufacturers of**

**Superfine Hosiery Fabrics**

★

**Managing Director :**

**K. SIVASUBRAMANIAM**

గారు! బాబు నన్ను వదలి వెళ్ళిపోయాడు. ఇక నాకు కనిపించడు" అని విలపించసాగాడు. ఐదు నిమిషాలు తర్వాత యీలోకానికి వచ్చాను. బాబు చనిపోలేదు, నిద్రపోతూవున్నట్లు పడుకొనివున్నాడు. వాణ్ణి చూచి నాలో నేను కుమిలిపడ్డాను. నా బాధ లన్ని కన్నీటి రూపంలో వచ్చింది. గుండె పగిలి పొయ్యేలా లోలోపలనె కుమిలిపోయాను.

నేను కన్నీళ్ళు తుడుచుకొని "రంగన్న! బాధ పడకు ఎంతో అదృష్టవంతుడు కావున యింతటి చిన్న వయసులో అన్ని బంధాలు త్రెంచుకోని, బాబు మనల్ని వదలి వెళ్ళిపోయాడు. మనం ఏం చేస్తాం? అంతా భగవంతుని దయ" అన్నాను.

రంగన్న ఏకధారగా ఏడుస్తూ "అయ్యగారు! నా భార్య పోయినప్పుడు కూడ యింతగా బాధపడలేదు. ఈనాడు నా బాబు పోయాడంటే, యీ జీవితం ఎందుకు చెప్పండి? ఆ మాయ దారి దేవుడు నన్ను తీసుకొని నా బాబును బ్రతికించకూడదా? బాబుకు నాలుగు రోజులుగా జ్వరం. మూసిన కండ్లు తెరవ కుండా యీ రోజు శాశ్వతంగా కన్ను మూశాడు" అని అన్నాడు.

నా విధి నన్ను ఎంత క్రిందకు తోయాలో, అంతగా క్రిందకు పడ త్రోసింది. బాబును పెంచుకొని, జీవి తాన్ని వానినీడలో సార్థకం చేసుకోవాలని అను కున్నాను. కాని విధి మా యిద్దరిని విడదీసింది.

బాబుదగ్గర వెళ్ళి చేత్తో తల నిమిరి బాధతో "వచ్చే జన్మలో అయిన కలిగిన వాళ్ళ యింటిలో పుట్టి సంతోషంగా వుండమని" దీవించాను. నాకు తెలియ కుండా నా కండ్ల వెంబడి నీళ్ళు జలజల బాబు ముఖం మీద వ్రాలింది. నా నోటినుండి 'బాబు' అని పలవ రించాను.

వెంటనే కన్నీళ్ళు తుడుచుకొని రంగన్నవైపు తిరిగి "రంగన్న! ఇక ఏడిస్తే ఏం లాభంలేదు. బాబు


యునైటెడ్ ఇండస్ట్రీస్
ఫోన్ : 32892


(శ్రీ వత్సా ఇండస్ట్రియల్ ఎస్టేట్)
మేట్టుపాలయం రోడ్డు, కొయంబత్తూరు-641030

పంపుసెట్టుల విడిభాగములు, ఫుట్ వాల్వ్స్, చెక్ వాల్వ్స్, ప్లాంజస్ మొదలైనవాటిని తయారించువారు.

మేము రఫ్ కేస్టింగ్స్‌నే కాక, ప్లాంజస్‌ను, వారివారి డ్రాయింగ్సుకు తగినట్లు చిన్నవైనా, పెద్దదైనా ఆర్డరు ప్రకారం తయారించుతాము.

దయచేసి మాతో సంప్రదించండి, లేదా పూర్తి వివరాలకు వ్రాయండి. మీకు ఉచిత ముగా అన్ని వివరములూ తెలుతాము.

సామ నిలయం
వి. కె. కె, మేనన్ రోడ్డు,
కొయంబత్తూరు-641018 ఫోన్ : 30337



మనకు యిక లేదు. యీ డబ్బులు తీసుకొని జరగవలసింది చూడు" అని ఇరవై రూ||లు రంగన్న చేతికి యిచ్చి, కడసారిగా బాబును చూచి ఏడ్చుకుంటూ వచ్చేశాను.

ఆరోజు మధ్యాహ్నం 12 గం||లు కావస్తుంది. బాబును చూచి ఆఫీసుకు పోకుండా ఇంటికి రావడంతో లక్ష్మి నన్ను చూచి "ఏమండి! ఈ రోజు ఆఫీసుకు వెళ్ళలేదా?" అన్నది.

నేను కుర్చీలో కూర్చొని బాధతో జరిగిన సంగతులన్నీ తెలిపి "బాబు మనకు యిక లేదు" అని తెలిపాను.

ఆ మాట విని లక్ష్మి కుప్పలాగ క్రింద పడిపోయింది. వెంటనే నీళ్ళు తెచ్చి ముఖంమీద చల్లగా యీ లోకానికి వచ్చి, బాబు! బాబు!! అని గుండె చెరువయ్యేలాగ ఏడ్చింది. ఎంత ఏడిస్తే మాత్రం బాబు తిరిగి వస్తాడా?

నేను లక్ష్మిని ఓదార్చాను. లక్ష్మి "ఏమండి మనకు పిల్లల్ని పెంచుకొనే అదృష్టం కూడా లేదా?" అని కుమిలిపోయింది. "లక్ష్మి! మనకు అనుకుంటే సరిపోతుందా? మనం విధి చేతిలో కీలుబొమ్మలము. దాని ప్రకారము మనము నడచుకుంటున్నాము" అన్నాను.

నేను 10 రోజులు ఆఫీసుకు సెలవు పెట్టాను. నా మనసెందుకో యింటినుండి బయటకు నన్ను వెళ్ళనివ్వలేదు. ఇంటియందే వుండిపోయాను. 11 వ రోజు ఆఫీసుకు వెళ్ళాలి.

ఆరోజు వుదయం స్నానం చేసి బట్టలు వేసుకొని ఏదో ఆలోచించికుంటూ బస్టాండుకు బయలుదేరాను. నేను ఎలా పోతున్నానో నాకే తెలియదు. కాళ్ళు వెళ్ళుతున్న వైపే నడకసాగించాను.

నా కాళ్ళు నేరుగా పాడుబడ్డ సత్రం ముందు ఆగింది. తలయెత్తి చూడగా ఆ సత్రం కూడా నన్ను పరిహాశిస్తున్నట్లు అగుపించింది.

నాకు తెలియకుండా నా కాళ్ళు లోనికి బయలుదేరింది. లోపల రంగన్న, బాబు చనిపోయిన స్థలంలో పడుకొని పిచ్చివాడులాగా ఏడుస్తూ వుండడం చూచి నాకే అతనికి ఏమి చెప్పాలో తెలియకుండా కానేపు చూస్తూ వుండిపోయాను,

కొద్ది రోజులు పరిచయం వున్న నాకే బాబు పోయిన షాకునుండి తీరుకోలేకపోయాను. కాని, పెంచి, పెద్ద చేసిన తండ్రికి ఆప్రేమ ఎలా వుంటుందో గ్రహించగలిగాను.

రంగన్నను చూడగా, ఏడ్చి ఏడ్చి కండ్లు లావైపోయింది. గడ్డం పెరిగి పిచ్చివాడులాగా పడివుండడం చూచి, ఎంతటి కఠిన మనసు కలిగినవారికికూడా మంచులాగా కరగిపోతుంది.

రంగన్నను నాతోపాటు పట్నానికి తీసుకవెళ్ళి అక్కడ నాకు తెలిసిన అనాధాశ్రమంలో చేర్పించాను.

ఆనాటినుండి, నాకు పిల్లలు లేరనే బాధగాని, పెంచుకుందామనే ఆశగాని నాకు లేదు. ఏ ఆశలకు లోబడని వాడై విధి ఆడించిన విధంగా బ్రతుకును సాగించాను. నిజం చెప్పాలంటే మనం అంతా విధి చేతిలో కీలుబొమ్మలుగా ఆడుతూ వుంటాము.

★

చక్కని అల్లిక - చల్లదనము!
ఇవే మా బనియన్ల ప్రత్యేకత!!




★
ఆర్. కె.
* బనియన్లు
* జెట్టీలు
వీటికి ప్రసిద్ధి
చెందినది.
★

ఏజెంట్లు లేని ఊళ్ళో ఏజెంట్లు కావలెను.

: వివరములకు :

**R. K. KNITTINGS**

**P. N. ROAD, TIRUPUR -688602**